పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 20, 2018.

## ఇవియంలు పరిశీలించిన జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

భారత ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు కాకినాడలోని ఇవియం గొడౌన్లలో ఉన్న ఇవియంలను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారంనాడు తనిఖీ చేసారు. కాకినాడ కలక్టరేట్ సమీపంలోని ఇవియం గొడౌనును వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గొడౌన్ల సీళ్ళను తొలగించి గొడౌను తెరిచారు. ఈ గొడౌన్లలో ఇవియంలను భద్రపరిచి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోలు యూనిట్లను పరిశీలన చేసారు. జిల్లాలో ఎం.పి., ఎంఎల్ఏ ల ఎన్నికల కోసం వినియోగించే 13,369 బ్యాలెట్ యూనిట్లు, 9960 కంట్రోల్ యూనిట్లను 10 రోజులు పాటు పరిశీలించే ఏర్పాట్లను కలక్టరేట్ అధికార్లు చేశారు. ఈ పరిశీలనలో భాగంగా ఆయా బాక్సుల్లో ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను క్రమ ప్రకారం పరిశీలించి, దీని పై ఎన్నికల సంఘానికి నివేదికను సమర్పించనున్నారు. ఈ పరిశీలన కోసం ప్రతీ రోజు 15 మంది సిబ్బంది హమాలీల సహకారంతో ఈ తనిఖీని చేపట్టనున్నారు. ఈ తనిఖీకి అవసరమైన కంప్యూటర్లను, ఇవియం గొడౌన్ల ప్రాంతాల్లో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎనిమిరెడ్డి మాలకొండయ్య , బిజేపి, వివిస్ స్వామి, ఐఎంసి, జి.సాయిబాబు, టిడిపి, నక్కా కిషోర్, కె.ఎ.శ్రీనివాస్, సిపిఐ, పలివెల వీరబాబు, సిపిఎం, సిహెచ్.అజయ్ కుమార్, సిపిఎం, రఫీఖాన్, వైఎస్ఆర్సిపి, ట్రైనీ కలక్టర్ ఓ.ఆనంద్, డిఆర్ఓ ఎస్వివిస్ సుబ్బలక్ష్మి, ఆర్డిఓ ఎల్.రఘుబాబు , అర్బన్ తహసిల్దార్ బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.